జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం 07-10-2025
పేజీలు : 6



## కోడెమొక్కు ఒక ఆచారం కాదు...

# బలమైన విశ్వాసం

- రాజన్నాలయంలో ప్రతిధ్వనించే కోడెల రంకెలు భక్తి ఉత్సాహం
- దివ్యాంగ భక్తుడి కోడె మొక్కు.. అచంచల భక్తికి నిదర్శనం
- రాజన్న దర్శనం కోడె మొక్కుతోనే సంపూర్ణం
- కోడెమొక్కు వెనుక ఉన్న శివభక్తి తత్వం



**వేములవాడ (ప్రజాజ్యోతి)**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం దివ్యాంగుడైన ఓ భక్తుడు తన వీల్ చైర్ లో కూర్చొని సైతం భక్తి శ్రద్ధలతో "కోడెమొక్కు"చెల్లిస్తున్న దృశ్యం ప్రజాజ్యోతి దినపత్రిక ప్రతినిధి కెమెరాకు చిక్కింది. దక్షిణ కాశీగా పేరు గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న కోడె మొక్కుల ప్రాధాన్యం, ఆచారం, భక్తి విశ్వాసం గురించి "ప్రజాజ్యోతి దినపత్రిక" ప్రత్యేక కథనం.
తెలంగాణ రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శతాబ్దాల నాటి చరిత్రను కలిగిఉన్న పవిత్రక్షేత్రం.భక్తులు ప్రేమతో "దక్షిణ కాశీ"గా పిలుచుకునే ఈ క్షేత్రం, శివభక్తి సమైక్యానికి ప్రతీక..

**కోడె మొక్కులు - భక్తి ప్రతిజ్ఞాత్మక సంకేతం**
వేములవాడ రాజన్నాలయంలో ప్రత్యేకంగా కనిపించే పద్ధతుల్లో 'కోడె మొక్కు' అనేది ఒకటి. భక్తులు తమ మనసులో ...

మిగతా 6లో...

4 లో..

యూరియా పంపిణీ పట్ల

## అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మహిళా సంఘాల సభ్యులకు త్వరలోనే

## చీరల పంపిణీ..

రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి ):** సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కేకే మహేందర్ రెడ్డి తో కలసి పరిశీలించారు.

మిగతా 6లో...

# సంక్షేమం, అభివృద్ధి యే కాంగ్రెస్ ధ్యేయం

**కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్**



**జమ్మికుంట,అక్టోబర్06 ( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ నియోజకవర్గ సంక్షేమం, అభివృద్ధి యే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం ప్రణవ్ నివాసం లో కాంగ్రెస్ పార్టీలో వీణవంక మండలం ఘన్ముక్ల గ్రామం నుండి బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల నుండి పెద్ద ఎత్తున పలువురు నాయకులు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో చేరారు. ప్రణవ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు,రాబోయే రోజుల్లో ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తామని వీణవంక మండలం నుండి ఎక్కువ మెజారిటీ స్థానాలు గెలిచి వస్తామని నాయకులు తెలిపారు

## ఎల్లారెడ్డిపేటలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం

**సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి**

**ఎల్లారెడ్డిపేటఅక్టోబర్ 6( ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సోమవారం రోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ స్థాయి సమావేశం జరిగింది .ఈ కార్యక్రమానికి సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి హాజరయ్యారు .ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టపడి పనిచేసిన వారికి పార్టీ లో ఉన్నత స్థాయి గుర్తిస్తుందని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సంక్షేమ పథకాలను ఆర్ గ్యారంటీలను ప్రజలకు వివరించి జడ్పిటిసి, ఎంపీటీసీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని విధంగా ఎంపీపీ పీఠాన్ని కైవసం చేసుకునే కష్టపడాలని వారికి తప్పక నామినేటెడ్ పదవుల్లో స్థానం లభిస్తుందని చెప్పారు .సర్పంచి వార్డ్ మెంబర్ స్థానాల నుండి జెడ్పిటిసి లను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుని జిల్లా పరిషత్ చైర్మన్ కాంగ్రెస్ జెండా ఎగరవేస్తుందని కార్యకర్తలతో అన్నారు .ఈ కార్యక్రమంలో వీర్నపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ,గంభీరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లారెడ్డిపేట మండలం కాంగ్రెస్ అధ్యక్షులతో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాట నరసయ్య ,భూత శ్రీనివాస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరిలాల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సాహెబ్, ఉపాధ్యక్షుడు షేక్ గౌస్ ,పందిళ్ల లింగం గౌడ్ ,బుగ్గ కృష్ణమూర్తి ,సుడిది రాజేందర్ ,శ్రీనివాస్ రెడ్డి ,దేవేందర్ ,మేడిపల్లి దేవానందం ,బాలు యాదవ్ ,వెంకటేష్ ,లింగమూర్తి ,గంగన మల్లారెడ్డి ,చెట్టుపల్లి బాలయ్య ,కల్లూరు బాపురెడ్డి పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న సెల్ ఫోన్ బాధితునికి అందజేత

**జమ్మికుంట, అక్టోబర్06( ప్రజాజ్యోతి ):** నెలరోజుల క్రితం పోగొట్టుకున్న సెల్ ఫోన్ పోలీసులు వెతికి పట్టుకుని బాధితుడికి అందజేశారు. జమ్మికుంట మండలం విలసాగర్ కు చెందిన రాసపల్లి సుమన్ తన ఫోన్ పోయిందని పోలీసు స్టేషన్ లో ఫిర్యాదుచేశాడు. సిఐ రామకృష్ణ గౌడ్ ఈ విషయంపై స్పందించి సీఈఐఆర్ పోర్టల్ లో ఫోన్ ఐ ఎం ఈ ఐ నమోదు చేశారు. దీంతో ఫోన్ ఉన్న లొకేషన్ ఆధారంగా దాన్ని వెతికి పట్టుకుని సుమన్ కు తిరిగి ఇచ్చారు... పోలీసులకు సుమన్ కృతజ్ఞతలు తెలిపారు.



# సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడి చేయడం హేయమైన చర్య



**హుజురాబాద్, అక్టోబర్ 06, (ప్రజా జ్యోతి :** భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు న్యాయమూర్తి గవాయి దాడి చేయడం హేయమైన చర్య అని ధర్మసమాజ్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మంద రాజు మహారాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అత్యున్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా ఉన్న దాడి జరిగితే సామాన్య ప్రజల భద్రత సంగతి ఏంటని అని ప్రశ్నించారు. సీజేఐ దళితుడు అనే ఉద్దేశంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీజేఐపై జరిగిన దాడి దళిత జాతికి జరిగిన అవమానమని అన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనట్లయితే దళిత సంఘాల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

# స్వచ్ఛంద సేవకుడిని వరించిన రాష్ట్రపతి అవార్డు

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, పలువురి అభినందన**





**వేములవాడ, అక్టోబర్ 6, (ప్రజాజ్యోతి:** వేములవాడ గ్రామీణ మండలం నమిలిగుండు పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగపల్లి మల్లేశం– భాగ్య దంపతుల కుమారుడు మని సాయి వర్మ నేషనల్ సర్వీస్ స్కీమ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా చేసిన సమాజ సేవకు గానూ, రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా సోమవారం ఢిల్లీలోని రాజ్ భవన్ లో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు,ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మని సాయి వర్మ కు శుభాకాంక్షలు తెలిపారు. యువత మరిన్ని మంచి పనులు చేసి రాష్ట్రానికి మరెన్నో అవార్డులు తేవాలని కొనియాడారు. జిల్లా వ్యాప్తంగా కుమ్మరి కుల సభ్యులు మని సాయి వర్మని అభినందించారు.

# దళితులపై అనుచిత వ్యాఖ్యలు ఊరుకునేది లేదు

**- ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు మారెపల్లి శ్రీనివాస్**




**హుజురాబాద్, అక్టోబర్ 06, ప్రజా జ్యోతి :** దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు మారెపల్లి శ్రీనివాస్ హెచ్చరించారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దళిత సామాజిక వర్గానికి చెందిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని ఆయన అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పట్ల అనుచిత వాక్యాలు మాట్లాడడం సరికాదని, ఇంతే కాకుండా మాదిగ సామాజిక వర్గాన్ని కించపరిచే విధంగా మాట్లాడినందుకు 24 గంటలలో క్షమాపణ చెప్పాలనీ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టి బొమ్మను దహనం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవునూరి రవీందర్, మోలుగురి అశోక్కాలువ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అటుకెక్కిన పేద విద్యార్థుల పథకం

**తొలి మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత**





**జగిత్యాల టౌన్, అక్టోబర్ 06,ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ సోమవారం రోజున సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ వర్గాల కు చెందిన చిన్నారులకు ఉచిత ప్రైవేట్ కార్పొరేట్ విద్యను అందించేందుకు బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం 17 సంవత్సరాల నుంచి విజయవంతంగ అమలు అవుతుందని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 22 నెలలుగా ఈ స్కీమ్ కింద 220 కోట్ల నిధులు బకాయి పెట్టి పాఠశాల యజమానులను ఇబ్బంది పెడుతుంది. బెస్ట్ అవైలబుల్ స్కూల్లో రాష్ట్రవ్యాప్తంగా 26 వేల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారిందని అన్నారు.జగిత్యాల జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులను పాఠశాల నుండి బయటకు పంపిస్తే వారి గోస చెప్పుకుందామని సోమవారం రోజు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోకి వెళ్లారు కాని అక్కడ వారిని పట్టించుకునే నాధుడే కరువయ్యారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పాఠశాల బకాయిలు వెంటనే చెల్లించి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని అని అన్నారు.

# ఆరోగ్య కేంద్రాల ఆవరణలో ఔషధ మొక్కలు నాటాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి):** జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో ఔషధ గుణాలున్న మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. వార్డు, ల్యాబ్, మెడికల్ స్టోర్స్, ప్రసూతి గది తదితర విభాగాలను పరిశీలించారు. ఇక్కడికి వచ్చిన రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణీ మాతా శిశు సంరక్షణ కార్డును పరిశీలించి టీకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుభ్రం చేయించాలని, ఎక్కడ చెత్తాచెదారం లేకుండా చూడాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఔషధ గుణాలున్న మొక్కలను నాటించాలని సూచించారు. సాధారణ ప్రసవాల ప్రాధాన్యతను గర్భిణీలకు వివరించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ ప్రసవాలను పెంచాలని ఆదేశించారు.

**బుధవారం బోధన కచ్చితంగా అమలు చేయాలి:** అన్ని పాఠశాలల్లోనూ బుధవారం బోధన కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం రామకృష్ణాపూర్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఐదవ తరగతి విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠం చదివించారు. రెండవ తరగతి విద్యార్థుల కోసం అవసరమైన ఫర్నిచర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న చిన్నారులతో ముచ్చటించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో బుధవారం బోధన తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. రామకృష్ణాపూర్ పాఠశాలలోని రీడింగ్ రూమ్ ఆకట్టుకుంటుందని, మరిన్ని పాఠశాలల్లో ఇదే మాదిరిగా గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సనా, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో సురేందర్, ఎంఈఓ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ ప్రిసిల్లా పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ఇద్దరు వ్యక్తులకు మూడు సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష

**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):** దొంగతనం కేసులో ఇద్దరు వ్యక్తులకు మూడు సంవత్సరాల జైలు శిక్షతోపాటు ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ న్యాయమూర్తి ఏ ప్రవీణ్ గురువారం తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల పట్టణ సీఐ కె కృష్ణ తెలిపారు. సీఐ మాట్లాడుతూ సిరిసిల్ల చెందిన ఆడెపు లక్ష్మణ్ తేది 7 10 2017 నాడు కళ్యాణ లక్ష్మి ఫంక్షన్ హాల్ లో కొడుకు ప్రశాంత్ వివాహం సందర్భంగా మధ్యాహ్నం 12 గంటలకు వారి ఇంటికి తాళం వేసి పోయినాడు రెండు గంటలకు ఇంటిలో కిరాయికి ఉన్నవారు భోజనాల అనంతరం వచ్చి చూడగా ఇంటికి వేసిన తాళం పగలగొట్టబడి తలుపులు తెరిచి ఉన్నవి అని వారికి తెలపగా వెంటనే వారు వచ్చి చూడగా హాలులో మరియు బెడ్ రూమ్లో గల ఇనుప బీరువాల తాళాలు తెరిచి ఉండి సామాన్లు చిందర వందరగా పడి వేసి ఉన్న ఈ బీరువాలో గల బంగారం మువ్వల హారం డజన్ 4 తులాలు ఒక బంగారు కమ్మలు జత, ఒక రింగ్ ఒక నాగపని బంగారు వీటి మొత్తం విలువ అందాదా 80 వేల రూపాయలు




కనిపించలేదని ఎవరో గుర్తుతెలియని దొంగలు పగలు వారి ఇంటి తాళం పగలగొట్టి చొరబడి బంగారు నగలు ఎత్తుకు పోయినరని ఆడెపు లక్ష్మణ్ అను అతను పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ గారు అయినా బి అంజయ్య గారు కేసు నమోదు చేసినారు అనంతరం సి. హెచ్. శ్రీనివాసరావు సిఐ గారు దొంగతనం చేసిన నిందితులను పట్టుకొని రిమాండ్కు తరలించి అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసినారు తర్వాత సి ఎం ఎస్ ఎస్. ఐ .శ్రావణ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ వేముల నరేష్ ఎనిమిది మంది(8) సాక్షులను ప్రవేశపెట్టినారు ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చేలుమల సందీప్ వాదించగా కేసు పూర్వపారాలు పరిశీలించిన న్యాయమూర్తి ఏ. ప్రవీణ్ గారు నేరస్తులు అయినా బొడ్డు సాయి మరియు పూదరి రాజులకు మూడు సంవత్సరాల కఠిన కారాగారా జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరికి 5000 రూపాయల జరిమానా విధించడం జరిగిందని సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కే .కృష్ణ తెలిపారు.

# గ్రీన్ ఫీల్డ్ నాగపూర్- హైదరాబాద్ హైస్పీడ్ కారిడార్ అభివృద్ధికి డీపీఆర్ నమూనా

**-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్**

**-హాజరైన జిల్లా కలెక్టర్ ఎం. హరిత**

**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ -06 (ప్రజా జ్యోతి ):** మహారాష్ట్ర- తెలంగాణ రాష్ట్రాల్లో విజన్ 2047 లో భాగంగా జాతీయ రహదారుల మాస్టర్ ప్లాన్ కింద నాగపూర్ నుంచి హైదరాబాద్ వరకు హై స్పీడ్ కార్ అభివృద్ధికై డిపిఆర్ నమూనా రూపొందించే విషయమై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ సమీక్షించారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహారాష్ట్ర- తెలంగాణ రాష్ట్రాల్లో విజన్ 2047 లో భాగంగా జాతీయ రహదారుల మాస్టర్ ప్లాన్ కింద నాగపూర్ నుంచి హైదరాబాద్ వరకు






హై స్పీడ్ కార్ అభివృద్ధి కోసం డిపిఆర్ నమూనా సిద్ధం చేసే విషయంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా నుంచి కలెక్టర్ ఎం. హరిత హాజరయ్యారు. నాగపూర్ నుంచి హైదరాబాద్ వరకు నేషనల్ హైవే అభివృద్ధి డిపిఆర్ నమూనాలో భాగంగా ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లా కలెక్టర్లతో మాట్లాడారు. సమావేశంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఫైబ్రోసిస్ స్కాన్ భిరంసద్వినియోగం చేసుకోవాలి

**డాక్టర్ మనోహర్**

**వేములవాడ, అక్టోబర్ 6, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలో గల



మనోహర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీ బుధవారం ఉదయం 10 గంటల నుండి ఫైబ్రోసిస్ స్కాన్శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ మనోహర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఫైబ్రోసిస్ స్కాన్ అనేది ఒక సాధారణ నొప్పిలేని సూదులు అవసరంలేని పరీక్ష.న్ అని, ఈ పరీక్ష ద్వారా కాలేయం ఆరోగ్య పరిస్థితిని ఖచ్చితంగా అంచనా వేయవచ్చన్నారు. ముఖ్యంగా కొవ్వు కాలేయ వ్యాధి సిర్రోసిస్ మద్యపానంవల్ల వచ్చే కాలేయసమస్యలు ఊబకాయం క్రానిక్ హెపటైటిస్ బి, సి, ఇతర కాలేయ సమస్యలను గుర్తించడానికి ఈ పరీక్ష ఉపయోగపడుతుందన్నారు. ఈ పరీక్షను ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు, మద్యపానం అలవాటు ఉన్నవారు, ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్నవారు,ఊబకాయం కలిగినవారు తప్పక చేయించుకోవాలని వైద్యులుసూచించారు. వివరాలకోసం 9000521404, 9000584510 సంప్రదించాలని పేర్కొన్నారు.

# ఎన్నికల నిబంధనల ప్రకారం పనిచేయాలి

**హుజురాబాద్, అక్టోబర్ 06, ప్రజా జ్యోతి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో



ప్రతి అధికారి ఎన్నికల సంఘం రూపొందించిన నియమ నిబంధనల ప్రకారం పనిచేయాలని హుజురాబాద్ ఎన్నికల సహాయ అధికారి, ఎంపీడీవో తూర్పాటి సునీత అన్నారు . సోమవారం పంచాయతీ రాజ్ ఎన్నికలలో భాగంగా హుజురాబాద్ పట్టణ శివారులోని కేసీ క్యాంపులో గల రైతు వేదికలో హుజరాబాద్ మండలంలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు, ప్రెసిండింగ్ అధికారులకు ఎన్నికల శిక్షణ కార్యక్రమము జరిగింది. ఈ సందర్భంగా టి. ఓ .టి. టి.మాధవరావు మాట్లాడుతూ ... ఎన్నికల సమయంలో ఎన్నికల విధులు నిర్వహించే వారు ఎవరైనా నిబంధనలో ప్రకారమే నడుచుకోవాలి అన్నారు. ఎన్నికల అధికారుల విధులు బాధ్యతల గురించి వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కిరణ్, సూపరింటెండెంట్ వేణుగోపాల్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ గా బాధ్యతలు

**మంథని, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):** మంథని మున్సిపల్ కమిషనర్ గా




ఎస్ మనోహర్ మళ్లీ బదిలీపై వచ్చి సోమవారం బాధ్యతలు చేపట్టారు ఇక్కడ పనిచేస్తున్న వెంకన్న జిహెచ్ఎంసి కి ఆకస్మికంగా బదిలీ కావడంతో పెద్దపెల్లి నుంచి బదిలీపై వచ్చిన మనోహర్ వీధులు చేపట్టారు. మూడు నెలల క్రితం మనోహర్ పెద్దపల్లి మున్సిపాలిటీ కి మేనేజర్ గా బదిలిపై వెళ్లారు. తిరిగి మళ్లీ మంథని మున్సిపల్ కమిషనర్ గా మనోహర్ బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు.

# వొడితల ప్రణవ్ కి కృతజ్ఞతలు తెలిపిన గౌడ సంఘం నాయకులు

**ఇల్లందకుంట,అక్టోబర్06 ( ప్రజాజ్యోతి ):**

ఇల్లందకుంటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి ఎండిఎఫ్ నిధుల ద్వారా 10 లక్షల రూపాయలను మంజూరు చేసిన హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ కి గౌడ సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ప్రణవ్ నివాసంలో గౌడ సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.



# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక




**కోనరావుపేట:అక్టోబర్.06( పజాజ్యోతి):**
కోనరావుపేట మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గన్నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా రొక్కం దేవారెడ్డి,ప్రధాన కార్యదర్శిగా జొన్నల రాజేందర్ గౌరవ అధ్యక్షులుగా మల్యాల ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్ననారు. ఉపాధ్యక్షులుగా కస్తూరి తిరుపతిరెడ్డి,దుంపటి నాగరాజు,గొర్రె సుధాకర్, ఎల్లే శ్రీనివాస్,ముఖ్య సలహాదారు దప్పుల కరుణాకర్, కోశాధికారిగా తాళ్లపల్లి దిలీప్, సంయుక్త కార్యదర్శి దండు దేవేందర్,గండి నరేష్,కార్యవర్గసభ్యులు తడుక శ్రీనివాస్,దప్పుల నరేష్, ఎర్రవెల్లి నరేష్,మందల సంజీవ్,సాసల గంగాధర్ మార్యల కిషన్ గుప్తా పర్శరాములు,తాళ్లపల్లి శ్రీకాంత్,సాసాల సురేష్,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రెస్ క్లబ్ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. అదేవిధంగా మండలంలో అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజలు మాకు సహకారం చేయాలని కోరారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న ఆ ర్హులైన విలేఖర్లకు ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్ ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అయన

# రైతులకు బోనస్ డబ్బులు చెల్లించండి

**ముస్తాబాద్ అక్టోబర్ 6 ( ప్రజా జ్యోతి ):**
మద్దికుంట గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ సమావేశం కంచర్ల శ్రీనివాస అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ జండా ఆవిష్కరణను సిపిఐ జిల్లా నాయకుడు గుంటి వేణు ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత యాసంగిలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో 44 మంది రైతుల నుండి రెండు లక్షల 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు కొన్నారు దీనికి కాంగ్రెస్ గవర్నమెంట్ సన్న రకం వాటిలో ధాన్యానికి ఆ ధాన్యాన్ని పండించిన రైతులకు బోనసుగా ఒక్కొక్క క్వింటాలకు 500 రూపాయలు బోనసిస్తామని చెప్పడం మూలంగా రైతాంగం బోనసులు నమ్ముకొని ప్రభుత్వం పైన విశ్వాసంతో వేలాది ఎకరాలలో సన్న రకం ధాన్యాన్ని పండించి ప్రభుత్వానికి అమ్మారు సన్న రకం ధాన్యానికి బోనస్ గా రాజన్న సిరిసిల్ల జిల్లాలో నాలుగు కోట్ల 62 లక్షల రూపాయలు రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది కానీ ఇప్పటివరకు ఆ డబ్బులు చెల్లించకపోవడం ప్రభుత్వం పైన తీవ్రమైన వ్యతిరేకత పెరుగుతుంది తెలంగాణ వ్యాప్తంగా రేషన్ షాపుల ద్వారా పేదలకు సన్న రకం బియ్యాన్ని పంపిణీ చేయడానికి కాంగ్రెస్ సర్ గారు ప్రయత్నం మంచిదే కానీ రైతాంగం పండించిన ధాన్యానికి బోనసి ఇవ్వకపోతే నమ్ముకొని పంటలు పండించిన రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నది తక్షణమే రైతులకు చెల్లించాలించిన బోనస్ డబ్బులు అయినా నాలుగు కోట్ల 62 లక్షల రూపాయలను వెంటనే చెల్లించి రేపు స్థానికంగా జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో పోటీ చేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ గవర్నమెంట్ కు రైతాంగం యొక్క వ్యతిరేకతను రుచి చూడాల్సి ఉంటుంది ఈ సమావేశంలో బాబు రాజేందర్ శంకర్ బాలయ్య మల్లయ్య రాజేందర్ కమలాకర్ చందు రాజేందర్ బాలరాజు కనకయ్య ప్రభాకర్ మల్లన్న తదితరులు పాల్గొన్నారు.




# ప్రధాన ఆస్పత్రిలో న్యాయ సహాయ కేంద్రం ప్రారంభం




**కరీంనగర్,అక్టోబర్ 06, (ప్రజాజ్యోతి):**
జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో న్యాయ సహాయ కేంద్రాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే. వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ న్యాయ సేవా అధికారి సంస్థ ప్రవేశపెట్టిన మాదక ద్రవ్యాల అవగాహన,వెల్నెస్ నావిగేషన్ పథకంలో భాగంగానే ఈ న్యాయ సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మాదకద్రవ్యాలు లేదా మద్యానికి బానిసైన వారు, వారి కుటుంబ సభ్యులు ఎటువంటి న్యాయ సమస్య ఎదుర్కొన్నా ఇక్కడ సహాయం పొందవచ్చునిఆయనపేర్కొన్నారు. కేంద్రంలో ప్రజలకు న్యాయ సలహాలు అందించడానికి ఒక న్యాయవాది, ఒక పారా లీగల్ వాలంటీర్‌ను నియమించినట్టు వివరించారు. మద్యానికి, మాదక ద్రవ్యాలకు బానిసలై జీవితాలను పాడు చేసుకోవద్దని రోగులకు, బంధువులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ పర్యవేక్షణ అధికారి వీరారెడ్డి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మహేష్, మానసిక రోగుల విభాగ అధిపతి అజయ్ కుమార్, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తికి జైలు శిక్ష



**గోదావరిఖని , అక్టోబర్ 6(ప్రజా జ్యోతి):**
డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన ఒక వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష పడింది.రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో జరిపిన తనిఖీల్లో పట్టుబడిన 11 మందిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ దుర్వ వెంకటేష్ ముందు హాజరుపరుచగా 10 మందికి రూ.20వేల చొప్పున జరిమానా విధించారు.ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్న వ్యక్తి రెండవసారి పట్టుబడగా 2 రోజుల జైలు శిక్ష విధించారని,శిక్ష పడిన వ్యక్తిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించినట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.రాజేశ్వరరావు తెలిపారు.

# రాజన్నను దర్శించుకున్న హాకీ క్రీడాకారిణి యేండాల సౌందర్య

**వేములవాడ, అక్టోబర్ 6, (ప్రజాజ్యోతి):**
వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామిని సోమవారం నిజామాబాద్ జిల్లాకు చెందిన అంతర్జాతీయ హాకీ ప్లేయర్ యేండాల సౌందర్య దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ క్రీడాకారిణి సౌందర్య మాట్లాడుతూ 10 సంవత్సరాల తర్వాత గర్భగుడిలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇండియన్ రైల్వేలో ఉద్యోగం చేస్తున్నట్లు తెలిపారు. దర్శనం సాఫీగా జరిగిందని, స్వామి వారి దర్శన భాగ్యం కల్పించిన ఆలయ అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు




# యూరియా పంపిణీ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**యూరియా పంపిణీ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), అక్టోబర్ 06:-**
వ్యవసాయ అవసరాల కోసం రైతులకు యూరియా పంపిణీ అంశంలో అక్టోబర్ నెలాఖరు వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా లభ్యత, పంపిణీ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వ్యవసాయ అవసరాలకు యూరియా పంపిణీ సంబంధించి పిక్ డిమాండ్ సమయం ముగిసిందని, అధికారులు రిలాక్స్ కాకుండా అక్టోబర్ నెలాఖరు వరకు అప్రమత్తంగా ఉంటూ పెండింగ్ డిమాండ్ కు రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.మన జిల్లా నుంచి స్టాకు పక్క జిల్లాలకు అక్రమంగా తరలి పోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు సజావుగా జరిగే దిశగా వ్యవసాయ శాఖ తరపు నుంచి పటిష్ట కార్యాచరణ వ్యవసాయ విస్తరణ అధికారుల వారీగా సిద్ధం చేసి పెట్టుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ సహాయ సంచాలకులు అంజనీ , శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమానికి కృషి

**- లియాఫీ హుజురాబాద్ అధ్యక్షుడు మోకిరాల సంపత్ రావు**



**హుజురాబాద్, అక్టోబర్ 06, ప్రజా జ్యోతి :**
ఎల్ఐసి ఏజెంట్లు సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని లియాఫీ హుజురాబాద్ అధ్యక్షుడు మోకిరాల సంపత్ రావు అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని దర్శిని ఫంక్షన్ హాల్ లో లియాఫీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ సందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ... ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమానికి లియాఫీ ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా లియాఫీ పోరాట ఫలితంగానే ఇటీవల కేంద్ర ప్రభుత్వం పాలసీలపై జీఎస్టీ రద్దు చేసిందని గుర్తు చేశారు. ఎల్ఐసి ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు లియాఫీ పోరాటం చేస్తున్నదన్నారు. ఏజెంట్లు ప్రతి ఒక్కరు ఐక్యంగా ఉండి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏజెంట్ల సమస్యల పై పోరాటం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మునగాల సమ్మారావు, కోశాధికారి గంట సంపత్, మీడియా ఆర్గనైజర్లు కుడుతాడి బాపురావు, పంజాల తిరుపతి, సత్యరాజ్, బత్తుల రాజలింగం, ఉపాధ్యక్షులు, జాయింట్ సెక్రెటరీలు, ఆర్గనైజింగ్ సెక్రటరీ, అడ్వైజర్లు, మహిళా విభాగం ఆర్గనైజర్ లు మాటికె స్వప్న, ఆకుల లలిత, ఇంద్రాదేవి, మల్లీశ్వరి, స్వరూప, మంజుల, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# మద్యం షాపులకు 42 దరఖాస్తులు

**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 06,ప్రజాజ్యోతి:**
కరీంనగర్ లో వైన్ షాపులకు 2025-27 సంవత్సరానికి సంబంధించిన నోటిఫికేషన్ సెప్టెంబరు 26న విడుదలైన సంగతి విధితమే. కాగా,జిల్లా వ్యాప్తంగా సోమవారం వరకు మొత్తం 42 దరఖాస్తులు వచ్చాయని ఎక్సైజ్ అర్బన్ సిఐ రాములు,రూరల్ సిఐ అశోక్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.కరీంనగర్ ఎక్సైజ్ శాఖ జిల్లా పరిధిలోని మొత్తం 94 వైన్ షాపుల నిర్వహణ కోసం సెప్టెంబర్ 26న నోటిఫికేషన్ విడుదల చేసింది.అయితే శనివారం వరకు కేవలం ఒకే ఒక్క దరఖాస్తు మాత్రమే స్వీకరించారు.ఇల్లందకుంటలో గెజిట్ నంబర్ 93 కోసం ముష్యం కాశీనాథం అనే వ్యక్తి రూ. 3 లక్షల చలాన్‌తో లైసెన్స్ కోసం దరఖాస్తు సమర్పించారు.సోమవారం ఒక్క రోజే 41 దరఖాస్తులు వచ్చాయి,దీంతో సోమవారం నాటికి మొత్తం 42 దరఖాస్తుల అందాయని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు,దరఖాస్తుల స్వీకరణకు అక్టోబర్ 18వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ప్రభుత్వం గడువు విధించింది,



# దళిత బహుజన అభ్యున్నతికి మంత్రి శ్రీధర్ బాబు కృషి

**నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షులు సేగ్గం రాజేష్**

**మంథని, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):**దళిత బహుజన వర్గాలకు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ అండగా నిలిచే వ్యక్తి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షులు సేగ్గం రాజేష్ అని పేర్కొన్నారు.ఇందులో భాగంగా మంథనిలో అంబేద్కర్ భవన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోటి రూపాయలు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. అంబేద్కర్ సంఘ భవన నిర్మాణానికి నిధుల మంజూరితో సంఘ కార్యకలాపాలు, విద్యార్థులకు లైబ్రరీ సౌకర్యం లభించనుండడం పై సేగ్గం రాజేష్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.



# సూచిక బోర్డులు లేకుండానే రోడ్డు నిర్మాణ పనులు

**-వాహనం అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు**

**-అధికారులు,కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే కారణం అంటున్న ప్రజలు**





**ధర్మారం అక్టోబర్ 6(ప్రజా జ్యోతి న్యూస్):**
ధర్మారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన చిప్ప మొండయ్య తలకు,కంటికి తీవ్ర గాయాలయ్యాయి.వారి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల్లోకి వెళితే... నర్సింగాపూర్ గ్రామానికి చెందిన చిప్ప మొండయ్య పత్తిపాక క్రాస్ రోడ్ వద్ద బట్టల దుకాణం నడుపుతూ వారి కుటుంబాన్నిపోషించుకుంటున్నాడు.ఆదివారం రాత్రి తన బట్టల దుకాణం మూసి వేసి పత్తిపాక క్రాస్ రోడ్ నుండి నర్సింగాపూర్ తన స్వంత గ్రామానికి వెళ్ళు మార్గంలో విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో చిప్ప మొండయ్య ద్విచక్ర వాహనంతో పాటు తను పడి ఉండడంతో దారి వెంట వెళ్ళు వాహనదారులు అతడిని గమనించి తీవ్ర గాయాల పాలైన మొండయ్య ను చూసి వారి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు.దారి వెంట వెళ్ళు వాహనదారులు 108కు ఫోన్ చేసి సమాచారం అందించగా అతనిని 108లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం, తీవ్ర గాయాలయ్యాయని డాక్టర్లు వేరే ఆసుపత్రికి తీసుకెళ్లాలని తెలుపగా వారి కుటుంబ సభ్యులు కరీంనగర్ లోని ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకెళ్లి చికిత్స చేయిస్తున్నారు.ఈ సంఘటనకు సంబంధించి రోడ్డు పనులు జరుగుతుండగా ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్ ఎలాంటి హెచ్చరిక బోర్డులు పెట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హెచ్చరిక బోర్డులు పెట్టకపోవడంతో వాహనాలు అదుపుతప్పి వాహనాదారులు గాయాల పాలవుతున్నారు.ఈప్రమాదానికికారణమైన అధికారులు ,కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని పై అధికారులను,జిల్లా కలెక్టర్ ను మొండయ్య కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ లో టీఏజేఎఫ్ సంఘం విలీనం

**-జర్నలిస్టుల సమస్యలపై పోరుకు ఏకమవుదాం-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**




**జమ్మికుంట,అక్టోబర్ 06 ( ప్రజాజ్యోతి ):**
తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల సాధన, జర్నలిజం విలువల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తున్న ఏకైక జర్నలిస్టు యూనియన్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ ) లో తమ సంఘాన్ని విలీనం చేస్తున్నట్లుతెలంగాణ ఆల్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీఏజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రకటించింది. సోమవారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీఏజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వి.రఘురాం, ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ రాజేందర్, జాతీయ కన్వీనర్ కూసం సారంగపాణి తదితరులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 2020 లో ఏర్పడిన తమ సంఘం రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో కమిటీలు ఏర్పడి జర్నలిస్టుల సమస్యలపై అధ్యయనం చేయడం జరిగిందని చెప్పారు. అయితే ఇటీవల కాలంలో జర్నలిస్టు సంఘాలు అనేకం పుట్టుకురావడం, కొన్ని యూనియన్ లు పాలకుల పక్షాన చేరి జర్నలిస్టులను విస్మరించడం వల్ల ప్రభుత్వాలు కూడా జర్నలిస్టులను చిన్న చూపు చూస్తున్నాయని, అందుకే రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టుల యూనియన్ గా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఒక్కటే జర్నలిస్టుల సమస్యలపై చిత్తశుద్ధితో పని చేస్తుదని గ్రహించి తాము తమ టీఏజేఎఫ్ సంఘాన్ని ఆ యూనియన్ లో విలీనం చేసి బలం చేకూర్చాలని నిర్ణయించామని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య నేతృత్వంలో సోమవారం తమ సంఘాన్ని టీడబ్ల్యూజేఎఫ్ లో విలీనం చేస్తూ తాము ఆ యూనియన్ లో చేరుతున్నామని ప్రకటించారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న తమ సంఘం సభ్యులంతా టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతారని వారు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని వారు ధ్వజమెత్తారు. తామంతా ఇక నుంచి టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిజం విలువల పరిరక్షణ, వృత్తి ప్రమాణాల పెంపుదలతో పాటు జర్నలిస్టుల సమస్యలపై కలిసి పోరాడతామని వారన్నారు. ఇదిలా ఉండగా అనంతరం జరిగిన ఫెడరేషన్ సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, టీఏజేఎఫ్ సంఘం తమ టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ లో విలీనం కావడం మంచి పరిణామమని అన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న టీఏజేఎఫ్ రాష్ట్ర నాయకులను ఆయన అభినందిస్తూ...వారికి టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ సభ్యత్వం ఇచ్చి యూనియన్ లోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులు తీరని అన్యాయానికి, అవమానాలకు గురయ్యారని, గత ప్రభుత్వాలు తీరని అన్యాయం చేశాయని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని అన్నారు. జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్ష, సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్య వైఖరిపై రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఐక్య కార్యాచరణతో ఆందోళన జరుగుతుందని,దీనికి జర్నలిస్టులంతా ఏకమై కలిసిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ చేరిన టీఏజేఎఫ్ నాయకులు శ్రీనాథరావు, షేక్ అహ్మద్, క్రాంతికుమార్ తదితరులకు మామిడి సోమయ్య సభ్యత్వం ఇచ్చి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్, బండి విజయ్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెంకటస్వామి, మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఎం. గోపాల్, సీనియర్ జర్నలిస్టు నాంపల్లి శ్రీనివాస్,సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల సభ్యులకు త్వరలోనే చీరల పంపిణీ

### రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క





**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి ):** సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కేకే మహేందర్ రెడ్డి తో కలసి పరిశీలించారు చీరలు నెచే విధానం దగ్గరుండి పరిశీలించి కార్మికుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాల సభ్యులకు త్వరలోనే పంపిణీ చేస్తామని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వర్ ఆదేశాలతో నేతన్నలకు 64 లక్షల చీరలు ఆర్డర్ చేయడం జరిగిందన్నారు కొంత ఆలస్యం అయినప్పటికీ చీరలు ఇస్తామని చెప్పారు కార్మికుల స్థితిగతులు వారి నేస్తున్న పని విధానం నేనెప్పుడూ చూడలేదని పరిశీలించలేదని అన్నారు ఈరోజు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కేకే మహేందర్రెడ్డి ఇతర అధికారులతో కలిసి వివిధ నేతలతో కలిసి చూసానని అన్నారు. వారి సంతోషాన్ని వారి కష్టాన్ని చూడడానికే ఇక్కడికి వచ్చానని చెప్పారు రానున్న రోజుల్లో నేతన్నలకు మరిన్ని ఆర్డర్లు ఇస్తామని ఇతర చీరలు యూనిఫార్మ్ హాస్టల్కు ఇచ్చే దుప్పట్లు అన్ని కూడా చేనేత కార్మికులకు ఇస్తూ నిరంతర వారికి పని కల్పించేలా కృషి చేస్తామని అన్నారు ముఖ్యమంత్రి కూడా చాలా సానుకూలంగా ఉన్నారని ఆమె తెలిపింది అలాగే వేములవాడలో 50 కోట్లతో యార్న్ డిపో ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే తలంపుతో లక్ష్యంతో సంకల్పంతో పనిచేస్తున్నామని అన్నారు దానికి అనుగుణంగానే ఇప్పటివరకు వడ్డీ లేకుండా 27 వేల కోట్లకు పైగా రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు మహిళలకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు పెట్రోల్ బంకులు సోలార్, పౌల్ట్రీ,డైరీ ఫార్ములు,అనేక రకాల 20 నుండి 20 రకాల వర్కులను గుర్తించి వారికి పని కల్పించి వారి ఆదాయాన్ని రెట్టింపు చేశామని తెలిపారు అలాగే మహిళా సమాఖ్యలకు బస్సులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు ఈ విధంగా ఒక్కో మహిళా సంఘానికి నెలకు 70 వేల రూపాయలు ఆర్టీసీ ద్వారా రావడం జరుగుతుందన్నారు గుర్తింపు అనేది ఉండాలి అనే ఉద్దేశంతో మహిళా సంఘ సభ్యులకు ఏకరిత దుస్తులు చీరలు అందించడం జరిగిందన్నారు అలాగే అంగన్వాడీ ఆయాలను టీచర్ అమ్మలకు నేతన్నలు లేచిన చీరలనే ఇచ్చామని అన్నారు భవిష్యత్తులో మరింత రెగ్యులర్గా ఉపాధి కల్పించే ఉద్దేశంతో వేములవాడలో డిపో ఏర్పాటు చేశామన్నారు అలాగే ఎల్లప్పుడూ మహిళలు మహిళ సంఘాలు బలోపేతం చేస్తామన్నారు మహిళా సంఘంలో వడ్డీ లేని రుణం తో సంతోషంగా ఉన్నారని అన్నారు ఆపతొచ్చిన సంపద వచ్చినా మహిళా సంఘం ఉందని ధీమావారికి ఉందని తెలియజేశారు మహిళా సంఘ సభ్యురాలికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయితే వారికి ఇల్లు కట్టుకోనికి డబ్బులు లేకపోతే ముందస్తుగా మహిళా సంఘం నుంచి ఒక లక్ష రూపాయలు లోన్ తీసుకునే అవకాశం కల్పిస్తున్నామని అన్నారు ఒక్కొక్క జిల్లాలో ఆరు కోట నుంచి 10 కోట్ల వరకు వడ్డీ లేని రుణాలు ఇచ్చామని అన్నారు బ్యాంకర్లు కూడా మహిళా సంఘాలకు సక్రమంగా లోన్లు ఇస్తున్నారు ఎందుకంటే వాళ్ల రికవరీ కూడా ఉంది కాబట్టి బ్యాంకులు తొందరగా డబ్బులు ఇస్తున్నారు గవర్నమెంట్ కూడా డబ్బులు లేకుండా వడ్డీకి ఇస్తుంది మహిళ మంచి గా ఉంటే ఆ ఇంట్లో కొడుకు కూతురు భర్త అందరూ మంచిగా ఉంటారని ఆమె అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వము రేవంత్ రెడ్డి ప్రభుత్వము ముందుకు వెళుతుందన్నారు మహిళా సంఘ సభ్యులు మరణిస్తే ఆ సంఘ సభ్యురాలికి లోను మాఫవుతుందని అదేవిధంగా రెండు లక్షల ఇన్సూరెన్స్ ఉందని అన్నారు.





# ఎల్లారెడ్డిపేటలో కాంగ్రెస్ పార్టీలో 25 మంది చేరిక

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):**
ఎల్లారెడ్డిపేట రాచర్ల గొల్లపల్లి కి చెందిన కంట్రోలర్ మద్దికుంట లక్ష్మణ్ సోమవారం రోజు కాంగ్రెస్ పార్టీలో ఆయనతోపాటు దాదాపు 25 మంది కార్యకర్తలు సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కండవకప్పి పార్టీలోకి ఆహ్వానించారు .రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాసేవ చేయడానికి ముందుకొచ్చిన ఆర్టీసీ రిటైర్డ్ కంట్రోలర్ ను కేక మహేందర్ రెడ్డి అభినందించారు .పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకోవాలి సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ ,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాహెబ్, కాంగ్రెస్ నాయకులు బుగ్గ కృష్ణమూర్తి మరియు శ్రీనివాస్ రెడ్డి



మధుర కోళ్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ మిషన్ అందజేత




**జగిత్యాల టౌన్, అక్టోబర్ 06,ప్రజాజ్యోతి:**
జగిత్యాల పట్టణం ధరూర్ క్యాంపులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో వాటర్ ప్యూరిఫైయర్ మిషన్ ను అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్,రోటరీ క్లబ్ గవర్నర్ రామ్ ప్రసాద్.రోటరీ క్లబ్ సభ్యులు చారి,మంచాల కృష్ణ,సిరిసిల్ల శ్రీనివాస్ ,టివి సూర్యం , రాజు,అడువల లక్ష్మణ్, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు,నాయకులు సురేందర్ రావు, రామ్మోహన్ రావు కొత్త ప్రతాప్ ,నక్కల రవీందర్ రెడ్డి మల్లారెడ్డి రాజేశ్వర్ రెడ్డి,మహేష్, ఆంజనేయులు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కోడెమొక్కు ఒక ఆచారం...

(మొదటిపేజీ తరువాయి)

వున్న కోరికల్ని, కష్టాలను తీర్చమని స్వామిని వేడుకొని కోడె రూపంలో శివునికి అర్పిస్తారు.

**నిజ కోడె మొక్కు**



భక్తులు ఏదైనా మనసులో ఉన్న కోరిక నెరవేరుతుందనే నమ్మకంలో భాగంగా ఒక కోడెను ప్రతిజ్ఞగా పెంచి ప్రతిపాలన పూర్తయిన తర్వాత స్వామివారి ఆలయానికి తీసుకువచ్చి ఆలయం చుట్టూ తిప్పి నిజకోడె రూపంలో సమర్పిస్తారు. ఈ నిజ కోడె మొక్కులు పూర్తి చేయడంతో కోరిక నెరవేరిందనే కృతజ్ఞతా చిహ్నంగా భావిస్తారు.

**ఆచారం వెనుక ఉన్న విశ్వాసం**

స్థానిక పురాణ కథల ప్రకారం, వేములవాడలో శివయ్య కోడె స్వరూపాన్ని ఎంతో ఇష్టపడతాడని నమ్మకం ఉంది. “రాజరాజేశ్వరుడి దర్శనం కోడెతోనే సంపూర్ణమని” భక్తుల నమ్మకం. అందుకే అనేక మంది యాత్రికులు సుదూర ప్రాంతాలనుంచి వచ్చి కోడె మొక్కులు చెల్లించు కొంటారు. తాము కట్టే కోడెను ఆలయ ప్రాంగణంలోని ప్రాచీన రథవీధిలో పరిగెత్తిస్తారు. ఆ కోడె మొక్కు భక్తి ఉత్సాహంతోంతో నిండిన దృశ్యం. చిన్నారుల నుంచి వృద్ధుల దాకా అందరూ ఈ సన్నివేశాన్ని ఆనందంగా తిలకిస్తారు.

**వైభవం - ఆధ్యాత్మికత కలబోత**

శివరాత్రి, మహాశివరాత్రి, కార్తీక మాసం రోజుల్లో కోడె మొక్కులు విశేషంగా పెరుగుతాయి. ఆ సమయంలో వేములవాడ చుట్టుపక్కల ప్రాంతం కోడెల అరుపులతో (రంకెలతో) ఘంటానాదాలతో, మంత్రపఠనాలతో ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంటుంది. ఆలయ మండపాల దారుల్లో భక్తుల జపాలు, శివనామస్మరణలు మార్మోగుతూ పూరితమవుతాయి.

**సామాజిక-ఆర్థిక కోణం**

ఈ ఆచారం కేవలం ఆధ్యాత్మికత మాత్రమే కాదు, గ్రామీణ జీవవిధానంలో కూడా కీలక పాత్ర పోషిస్తుంది. భక్తులు తెచ్చే కోడెలలో కొన్ని ఆలయం ఆధ్వర్యంలో పశువుల సంరక్షణకు, రైతులకు అందిస్తారు.

**భక్తిలో విశ్వాసం**

వేములవాడలో కోడె మొక్కు కేవలం ఒక ఆచారమే కాదుఅది అంతమైన విశ్వాసానికి ప్రతిరూపం. వేదకాలం నాటి హవనకార్యాలు,యజ్ఞీయ విధులు నేటి ప్రజా భక్తిలో ఈ ‘కోడె మొక్కు’ రూపంలో అంతర్లీనమై ఉన్నాయి. భక్తులు శివుని కరుణతో తమ జీవితాలలో మార్పు సంభవిస్తుందనే అచంచల నమ్మకంతో ఈ ఆచారాన్ని కొనసాగిస్తున్నారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రతి కోడె మొక్కు, ప్రతి నమస్కారం – భక్తి, సంప్రదాయం, విశ్వాసం లయబద్ధమైన ఆధ్యాత్మిక కథనం.

**(వొడ్యాల వేణు ప్రజాజ్యోతి ప్రతినిధి వేములవాడ )**